మధ్యయుగాలనాటి రాక్షసదోపిడి విధానాలకు గురియైన టిబెట్

బానిసల నికృష్ట జీవిత పరిస్థితులు

టిబెట్‌ను భూతలస్వర్గంగా చిత్రించారు పాశ్చాత్యులు రచయితలు. కాని వాస్తవానికి మధ్య యుగాల నాటి అజ్ఞానాంధకార చరిత్రలో ఒక పుట అనవచ్చు టిబెట్టును. ఈ నాటికీ టిబెట్టులో చాలా వెనుకబడ్డ సామాజిక విధానం - క్రూరమైన దాస్యపద్ధతి - ఇంకా ప్రధానంగా అమలులోవుంది. ఆధునిక చరిత్ర నాగరిక ప్రపంచమూ ఎన్నడో మరచిపోయిన మధ్యయుగాల నాటి రాక్షస పీడనా పద్ధతులు, చిత్ర హింసలు అత్యధిక ప్రజానీకంపై బానిసలపై కొనసాగుతూనే వున్నాయి.

వెనకబడిన ఈ సామాజిక విధానాన్నే, అభివృద్ధి నిరోధకులయిన బానిస యజమానులు, సామ్రాజ్యవాద ఏజెంట్లు ఈమధ్య లేవదీసిన తిరుగుబాటుద్వారా, నిలబెట్టదలచారు.

తిరుగుబాటు తర్వాత, ఈ బానిస విధానంలో ఉన్న అత్యంత నీచ పద్ధతులు వెలుగులోకి వచ్చాయి వెనుకటి టిబెట్ స్థానిక ప్రభుత్వం చిత్రహింసలకై జైళ్లలోను, చిత్ర హింసా మందిరాలలోను ఉపయోగించే అనేక సాధనాలను ప్రజా విమోచన సైన్యం కనుగొంది.

గుట్టలు గుట్టలు కొరడాలు పడివున్నాయి "అగౌరవంగా" ప్రవర్తించినా, యజమానుల గౌరవం తప్పిపోయినా ఈ కొరడా శిక్ష విధించుతారు. 50 నుండి 300 దాకా దెబ్బలు కొడతారు. యూరప్‌లో మధ్య యుగాలలో అవలంబించిన పాశవిక పద్ధతులు - చర్మం ఒలవడం, కొట్లలో నిర్బంధించడం, శరీరాంగాలను ఖండించడం తొలగించడం తెగగొట్టడం, మొదలైన క్రూర విధానాలు - విస్తృతంగా అవలంబించుతారు చిత్రహింసల ఉపయోగించే పనిముట్లలో రాతిటోపీ ఒకటివుంది ఇది కనుగుడ్లు పీకడానికి ఉపయోగపడుతుంది. 50 పౌన్ల బరువు నెత్తిన పెట్టిన ఫలితంగా ముందుకువచ్చిన కనుగుడ్లను సులభంగా కొంకెతో ఊడదీయుతారు.

టిబెట్టులో రెండు ప్రధాన వర్గాలున్నాయి: అవి బానిసయజమానులు, బానిసలు. ఇదివరకటి స్థానిక ప్రభుత్వం సైనిక కోర్టు, పోలీసు సహాయంతో మధ్యయుగాలనాటి ఈ నియంత్రృత్వ విధానాన్ని, బానిస యజమానుల సాధనంగా ఉండి కొనసాగించింది బానిస యజమానులు న్యాయ నిర్ణేతలు కూడా. తమ తమ ఎస్టేట్లలో వారే న్యాయ విచారణ జరిపి తీర్పు చెబుతారు వారికి స్వంతంగా పోలీసులు, కోర్టు, జైళ్ళు, చిత్రహింసా మందిరాలు ఉన్నాయి

టిబెట్‌లో 5 లక్షల చదరపుమైళ్ళ ప్రాంతంలో - ఇదే ఉత్పత్తికి ప్రధాన సాధనంకూడా - భూమీ, చాలకరకు పశువులూ మూడురకాల బానిస యజమానులకు చెందుతాయి. స్థానిక ప్రభుత్వం, బానిస యజమానులలోకెల్లా పెద్దది దీనికి మొత్తం భూమిలో 100కి 40పాళ్ళవుంటుంది. ఇక మతాలకురాచవంశీకులకు 100కి 30 పాళ్ళవుంటుంది. ఈ బానిసయజమానులు, రాచవంశీకులు ఉద్యోగులు, మతాధికారులు (చాలా మంది అధికారులు, మతాధిపతులు ఉన్నత వంశాలనుండి వచ్చినవారే) టిబెట్ జనాభా అయిన 12 లక్షలలోను 100 కి అయిదుగురు మాత్రమే

ఈ భూములపై యాజమాన్యం ఉండటం వలన, బానిస యజమానులు, శతాబ్దాలుగా క్రూరమైనదోపిడి నిరంకుశ పద్ధతులతో టిబెట్ ప్రజలపై తమ పెత్తనాన్ని రుద్దుతూ వచ్చారు.

ఈకొద్దిమందిని 100 కి 80 మందిగా ఉన్న రైతులూ, పశువుల కాపర్లూ (100 కి 60 మంది రైతులు, 100 కి 20 మంది పశువుల కాపర్లు) పోషించుతున్నారు బానిస యజమానులు అతి దుర్మార్గం చేస్తూఉంటారు 100 కి 15 మంది అయిన లామాలను బానిసలే పోషించుతారు లామాలు పశువులను పెంచడంగాని, పోషించడంగాని చేయరు.

టిబెట్‌లో 200 రాజవంశకుటుంబాలున్నాయి. ఇందులో 20 లేక 30 మంది కుటుంబాలవారే ఇదివరకు స్థానిక ప్రభుత్వం పరిపాలకులు. వీళ్ళుమంది బానిసలకు యజమానిగా ఉండడం సాధారణ విషయమే.

యూటు బాసీ - డాంగ్ చూ, షాగాబే - బా, పలావాటూడిన్ యాండింగ్‌లు ద్రోహులుగా తేలారైన భారతదేశానికి పారిపోయారు. వీరు, ఒక్కొక్కరు 10 వేలమందిని బానిసలుగా గల్గిన 24 ఉన్నత వంశకుటుంబాలలోని వారే.

బానిసలకు రాజకీయ హక్కులు గాని, వ్యక్తిగతస్వేచ్ఛగానిలేదు. తామే పని చేస్తున్న భూమినుండి వారు విడిచి వెళ్ళడానికి వీలులేదు. భూమిని కొనడం, అమ్మడం ప్రత్యేకంగా ఉన్న పశు భూమిని కొనుచేయడం బానిసలకు నిషిద్ధం. వారలాచేస్తే భూస్వామిక సంబంధాలు [illegible]

బానిసలకు కొత్తగా పుట్టిన బిడ్డల నందరినీ కాతాలో రిజిస్టర్ చేసుకొంటారు. భవిష్యత్తులో వారు తమకు బానిసలుగా ఉంచుకోడానికని

బానిస స్త్రీల బాధలు చెప్పనవసరంలేదు. బానిస యజమానులు వారిని అవమానించడమేగాక, మానభంగం కూడా చేస్తారు బానిస యజమానులే గాక, వారి లామాలు, ఉద్యోగులు కూడా మానభంగం చేస్తారు. వెనకటి స్థానిక టిబెట్ ప్రభుత్వం ఆర్థిక సభ్యులతోకూడి ఉండేది. అందులో ఒక డైవ్వాలు లెన్ చాంగ్ జెడ్జీ తిరుగుబాటుదారుకూడా ఇతనిక్రింది బానిసగా ఇంటి చాకిరీ చేసే 23 ఏండ్ల యువతిని ఇటీవల నూతన ప్రభుత్వ ప్రతినిధులు సందర్శించారు. ఆమె మూడేండ్ల బిడ్డకు తండ్రి

చిపూ-జెన్

యెవరని అడిగితే తనకు తెలియదని ఆమె చెప్పింది. ఆమెను ఆ ఇంటికి తీసుకువచ్చిన కొన్ని ఏండ్లనుండి కూడా ఆ ఇంటిలోని ప్రభుత్వసౌకరూ, అతని కొడుకూ కూడా ఆమెను అనుభవించుతూ వున్నారట.

బానిసలకు ఒక అంగుళం భూమి కూడాలేదు. వారికి జీతనాతాలుకూడా లేవు

యజమానులు ఉన్న భూమిలో కుంచిదానిని లేక "స్వంతభూమి"గా ఉపయోగించుకొంటారు. 100 కి 70 వంతులు తమ క్రిందఉంచుకొని, మిగతా 30 వంతులు బానిసలకిస్తారు. ఈ 30 పాళ్ల భూమిని పొట్టనింపుకోడానికి బానిసలు చెన్తున్నా, ఎక్కువ కాలు, నడరానాలు, వెట్టి చాకిరీలు చేయవలసి ఉంటుంది

దీనికితోడు, ఆదాయమున్నా లేకున్నా, వయస్సుతో నిమిత్తం వారికి భోజనం, వసతి సౌకర్యాలేగాక,

తిరుగుబాటుదారులచే కళ్ళు ఊడబెరుకబడిన ఒక బానిస

మొదలైనవేగాకుండా స్థానిక ప్రభుత్వానికి అధికారులకు చేయవలసిన పనులు చాలా వుంటాయి.

వీటన్నిటికీతోడు "ఉలాగ్" లేక "ఊలా" అనే పద్ధతి దారుణమైంది. దీని ప్రకారం స్థానిక ప్రభుత్వానికి దాని అధికారులకు, లేక స్థానిక ప్రభుత్వముద్ర ఉన్న ఏవ్యక్తి అయినా అతనికి ఉచితంగా రవాణా సౌకర్యాలు కల్పించాలి. అందు కవసరమైన పశువుల్ని, మనుష్యుల్ని సప్లయి చేయాలి

ఈ విధమైన భూమి పద్ధతులు, భూస్వామ్య సంబంధాలు అభివృద్ధిని అరికట్టాయి అందు చేతనే అనేక శతాబ్దాలుగా టిబెట్ సమాజం ఎదుగూ బొదుగూ లేకుండా వుంది.

వ్యవసాయం, పశుపోషణటిబెట్‌లో ముఖ్యవృత్తులు. ఇవి రెండూ ఇంకా వెనుకబడే వున్నాయి. రైతులు కొయ్య నాగళ్ళతో మాడు నాలుగంగుళాల లోతుమాత్రం దున్నుతున్నారు. పశువుల మందల్ని నీరూ, గడ్డిదొరికేచోటుకు తోలుకుంటూ పశువులకాపర్లు వెళ్ళుతూ వుంటారు. పశు మహాపండితే వల్లిన విత్తనాలకు అయిదురెట్లు వుంటుంది. ఒక్కసారి రెట్టింపుమాత్రమే ఉంటుంది. మనిషి ఒకటికి సగటున పండించే భూమి 160 పౌనులు. దానిలో నేరైతు జీవితం అంతా గడుపుతూవాలి. ప్రపంచంలోకల్లా తక్కువ పంట ఇది. పన్నులు, కాలు, వడ్డీ, మొదలైనవి చెల్లించాక రైతుకు మిగిలేది చాలా స్వల్పం, చాలా దీనకుటుంబాలు లీన్సు, అడవిలోని కందమూలాలతిని సంవత్సరమంతా గడుపుతారు.

టిబెట్ న్యాయసూత్రాల విషయం చెప్పనక్కరలేదు. బానిస పారిపోతే అతని కళ్లు పీకివేయవచ్చు. కాని భయంకర దారిద్ర్య బాధను తట్టుకోలేక చాలామంది పారిపోతూనే వుంటారు. బానిసలలో కూడా వివిధ తరగతులున్నాయి. డూయిచుస్ అనబడే ఈ తరగతి 100 కి 45 మంది వుంటారని తిరుగుబాటు కాలానికి దొరికిన లెక్కలబట్టి తెలుస్తుంది. మామూలు బానిసలు "చపా"లు ఇదివరలో పెద్దసంఖ్యలో వుండేవారు. ఇప్పుడు 100 కి 45 మందిమాత్రం ఉన్నారు. మిగతా 100 కి 10 మంది ఇంటిపనులుచేసే "లాంగ్-మెంగ్"లు. అమ్మడానికి కొనడానికి వీలయిన బానిసలలాంటి జీవితమే వీరిది

బానిసలలో చాలమంది పారిపోడానికి కారణం ఆస్వాలే

టిబెట్టులో వున్న మూడురకాల బానిస యజమానులు వడ్డీలద్వారా, విత్తనాలు ఆహారధాన్యాలు డబ్బు అప్పిచ్చుటద్వారా విపరీతమైనలాభాలు గడించుతారు. చైనా స్వాతంత్ర్యానికి పూర్వం ఈ వడ్డీ 100 కి 100 పాళ్ళు ఉండేది కాని తర్వాత కొంతతగ్గింది. అయినా 100 కి 80 నుండి 90 వంతుల దాకా బానిసప్రజలు బాకీదారులే.

చాంగ్-కో-హువా అనే టిబెట్ కమ్యూనిస్టుపార్టీ కమిటీ సహాయ కార్యదర్శి ఇటీవల ఒక గ్రామం సందర్శించాడు డుయిచుస్ 50 కుటుంబాలలో 49 కుటుంబాలకు రుణభారం వుందని ఆయన తెలుసుకున్నాడు. 50 వ కుటుంబానికి రుణం లేక పోడానికి కారణంవుంది. ఆ కుటుంబ యజమాని చాలా దీనవాడు చాల ముసలివాడు. తరిగి చెల్లించగల డనే నమ్మకం రుణదాతలకు లేదు.

గెర్డెన్ మఠానికి చెందిన ఒక బానిస ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి ఇలా చెప్పాడు: తన కుటుంబం 9 తరాలనుండి ఒక ఋణాన్ని వడ్డీ చెల్లించుతూ వచ్చిందట. ఇప్పటికీ బాకీవున్నసంఖ్య నమ్మశక్యంగానంత ఎక్కువగా ఉంది. 13,600 బాల్‌లు (ఒక్కొక బాల్‌కు 27 పౌనులు) ఇవి తీర్చాలంటే బానిసకు రెండువందల ఏండ్లయినా పట్టవచ్చు.

టిబెట్ ప్రజల, బానిసల బాధలను అంతరింపచేయడానికి కేంద్ర ప్రభుత్వం రోడ్లు, ఆరోగ్యం, వైద్య సహాయం మొదలైన శాఖలను తీసుకొంది. దానివల్ల కొంత మంచిజరిగింది. కాని బానిస యజమానులు అభివృద్ధిని అడ్డగించుతూ వచ్చారు.

మధ్యయుగాలనాటి తమ దోపిడీ పద్ధతికి ఎక్కడ అడ్డం వచ్చినా దీనిని నిరోధించేవారు. బానిసలతుఈభయంకర దుస్థితినుండి తప్పించడానికి కేంద్ర ప్రభుత్వ నిశ్చయించింది. వసంత కాలంలో విత్తనాలు చల్లే తరుణం ముందుగా ప్రతి సంవత్సరం, వడ్డీ లేకుండా విత్తనాలు గల్లయి చేయడానికి నిశ్చయించింది. బానిస యజమానుల చర్యలకూ, దానికి వ్యతిరేకంగా తిరగ బడుతుంది. కాని బానిస యజమానులు, విత్తనాలుఇచ్చిన కిటుకునే పిటుకూ దోచుకుంటూ ఉంటేవారు.

ఈ క్రూరవిధాన్ని సంస్కరించాలని 1956 లో బానిసలు కోరారు.

యజమానులు బానిసలకు విధించే శిక్ష - అడ్డబేడీలు

లేకుండా తలపన్న చెల్లించాలి. ఇది కళేబరం కల్గించే నిమిత్తం యువతులను కూడా సమకూర్చాలి. ఇలాంటి వెట్టి చాకిరీ 'చకాంగ్' అనే కుటుంబంలో సంవత్సరానికి చేసినది, 500 మనుష్యులు, 400 పశువులు ఒక రోజున చేసిన పనికి సమానంగా వుంది. ఒక "ఊలా" దీర్ఘప్రయాణం చేశాక అనేక మంది బానిసలు నాశనం కావడం, దివాళా తీయడం సంభవించింది. వస్తువులు పోయినా, చెడిపోయినా బానిసలే బాధ్యులు. టిబెట్ ఉద్యోగులు, రాచవంశీకులు, ఉన్నతి లామాలు వర్తకులకు అట్టిపుంటుంటారు. అందుచేతనే వారికి ఈ "ఊలా" ఉచితరవాణాపద్ధతిని కేంద్ర ప్రభుత్వం ప్రజా విమోచన సైన్యం రద్దుచేసింది. వారు మోసి రవాణా చేసే ప్రతి వస్తువుకు కూలీ ఇవ్వాలని నిర్ణయించింది. అందువల్ల బానిస యజమానులకు కేంద్ర ప్రభుత్వమన్నా, ప్రజా విమోచన సైన్యమన్నా గిట్టదు.

మరో రకం భూమిని మాంగ్ అంటారు. దీనిని అంటిపెట్టుకొని ఉన్న బానిసలు స్థానిక టిబెట్ సైన్యంలోకి ఒక్కరినైనా పంపాలి. ఇంతేగాక ఆ సైనికునికి కావలసిన ఆహారం, పోషణ ఆ కుటుంబమే భరించాలి.

బానిసలు చేసే శ్రమ ఫలితంలో 100 కి 70 పాళ్ళు యజమానులకు వివిధ రకాల పన్నుల పద్ధతులద్వారా చేరుతుంది.

భూదాసులుగా తమకున్న చిన్న చిన్న భూఖండాలమీద బానిసలు బ్రతికేడం కష్టం. యజమానులవద్ద వడ్డీకు బుణం తీసుకుంటూ వుంటారు.

ఈ విధమైన భూమి పద్ధతులు, భూస్వామ్య సంబంధాలు అభివృద్ధిని అరికట్టాయి అందు చేతనే అనేక శతాబ్దాలుగా టిబెట్ సమాజం ఎదుగూ బొదుగూ లేకుండా వుంది.

వ్యవసాయం, పశుపోషణటిబెట్‌లో ముఖ్యవృత్తులు. ఇవి రెండూ ఇంకా వెనుకబడే వున్నాయి. రైతులు కొయ్య నాగళ్ళతో మాడు నాలుగంగుళాల లోతుమాత్రం దున్నుతున్నారు. పశువుల మందల్ని నీరూ, గడ్డిదొరికేచోటుకు తోలుకుంటూ పశువులకాపర్లు వెళ్ళుతూ వుంటారు. పశు మహాపండితే వల్లిన విత్తనాలకు అయిదురెట్లు వుంటుంది. ఒక్కసారి రెట్టింపుమాత్రమే ఉంటుంది. మనిషి ఒకటికి సగటున పండించే

కందుకూరి

శ్రీ జె. బాపురెడ్డి

దురాచార తమాల తరతరాలుగా క్రుళ్లినట్టి
ఆంధ్రజాతిలో, మైత్ర్య జ్యోతి రగిల్చి వెల్గు
లందించి మనల వీడెను
'కందుకూరి' మహాశయుడు
నితాంత మా హిమాలయో
న్నతాశయుని కిడుము ప్రణము

ఆ నవకాంతి లవమ్మును
అజ్ఞానము మ్రింగనీకు
మానవాభ్యుదయ శిఖరము
మరలకుండ ఎక్కిపోమ్ము -
స్త్రీజాతిని అణగద్రొక్కు
ఏజాతి సుఖించదంచు,
స్వాస్థ్యోన్మాద సంఘమ్ము
స్వవినాశనకారి యంచు
'సంతులు' మరి మరి చెప్పిన
పాగమ్ములు మరచిపోకు
నవసమాజ నిర్మాణము
సకెవరి నడ్డురానీకు -
విశ్వకళోదధి మథించి
శాశ్వత సాహిత్య సుధలు
పంచిన వాఙ్మయలోక వి
రించి ఆపని స్మరియించుము -
పల్లెలలో బయట మాల
పల్లెలలో ప్రమాదాల
భ్రమానరణ తమోపీథి
పడిపోయిన జీవితాల

కాంతి కళల నించి క్రాంతి
శాంతి తీరముల చేర్చుము
సమత్వమును భంగపరచు
కటులిన గోడల కూల్చుము
రాజకీయ దుంధుగు లా
ర్భటిలో పడి మానవులను
చలికోతలు పెట్టు సమ
స్యలు లేవని త్రిప్పుపడకు
సంస్కరింపు ఈ వికృత
సంఘ జీవిత రూపమును
మన్నుతిన్న మనజాతిక
ఉన్నతి విలువలు గూర్చుము
కుల మత జాతి భేదాల
కలహమ్ముల కాల్చి వైచి
సమతాభ్యుదయ వాటి నా
[illegible]
రాకారము కల్పించుము,
కందుకూరి వీవేమము

అందరిలో ఉన్నవాడు
'రామయ్యలోనుండు' [illegible]
[illegible]
ఈ నరలోకమ్మున ప్రే
మానందముతో పంచును.

నీతిలాంధ

కథానిక

గంగ జాతరనాడు

శ్రీమతి వాసిరెడ్డి కాళీరత్నం

నిద్రమంచంమీదినుండి లేచి బయటికివచ్చి చూడ్డానికదా నాకళ్ళను నేను నమ్మలేక పోయాను. మేముండేది బెంగాయతుల వీధిలో. రాత్రికి రాత్రి ఏ అల్లావుద్దీన్ దీపమో తడ్డితే మాఇల్లు మరోవీధిలోకి మారిపోలేదుకదా. లేకపోతే నిన్న లేని ఈ గుడికాలాలన్నీ ఇవ్వాళ ఎక్కడనుండి వచ్చాయి? ఇంతకుముందు ఈ వీధిలో ఒక్క అంగడేవుండేది.

మా లక్ష్మి చీపురి తీసుకుని ఖుషుట వూడుస్తున్నది. కాని దానికేమీ ఆశ్చర్యం లేనట్టుంది. నే నడిగితే చెప్పింది.

"గంగపండుగమ్మా, రాత్రికి రాత్రే దుకాణాలన్నీ తెరుస్తారు. మీ వీధిలో కొత్తకాదూ, అందువల్ల [illegible] లేదు. ఈ చుట్టుపక్కల పల్లెలనుండి జనం విరగబడి పోతారమ్మా. ఈ పండక్కి ఈ వూరువాళ్ళు దండిగా దుడ్డు సంపాదిస్తారు."

ఇంటింటికీ నాలుగు వెదురుబొంగులు పాతి నాలుగు అకులూ, మండలూ వైనకిప్పు కాస్త పందిరి తయారు చేశారు. ఆ పందిరికింద ఈ దుకాణం. సిగరెట్లూ, అగ్గిపెట్టెల దగ్గర నుండి మిఠాయిలూ, పక్కాకూ, బొమ్మలదాకా అన్నీ వున్నాయి.

లక్ష్మి మళ్ళీ ఏమిటో చెప్పుతూ పోతున్నది.

"విన్నారమ్మా, మనకాకు చంగయ్యగారు వీళ్ళోళ్ళందరికీ అన్నదానం చేస్తున్నాడటమ్మా. ఎక్కడెక్కడి జనం విరగబడుతున్నారు."

చంగయ్యది మా ప్రక్కయిల్లే. ఈ మధ్య చంగయ్యపేరు మంచిగానా - చెడ్డగానా అంటే చెప్పలేముకాని ప్రజల నోళ్ళల్లో బాగా నానింది.

చంగయ్య డబ్బున్నవాడే. బహుశా ఓ లక్ష వుండవచ్చు. రెండు మూడు బట్టల దుకాణాలూ, చిల్లరసామానుల అంగడీ ఇంకా ఏవో కిమీషను వ్యాపారాలూ కూడా వున్నాయి. ఇలావుంటే వింతేమున్నది? అసలు కథ వేరే వున్నది.

ఏదో ఇళ్లస్థలం ఒకటి కక్కుర్తిగా అమ్ముడుపోతుందంటే అటుచూసుకుని చవగ్గా కొట్టేశాడట. అక్కడ ఇల్లు కట్టలని ప్రయత్నం. పంచిరోజు ఒకటి మాసుకుని పునాదులు త్రవ్వించబోయాడు. ఆవృత్తం అతన్ని వెతుక్కుంటూ వచ్చింది. నేల తొవ్వుతుంటే బంగారంతో నిండిన లంకె బిందెలు దొరికాయట. సరి, ఇంకేమున్నది? లక్షాధికారికి లాటరీ విరిగి నేతిలో పడింది.

అంచం ఇచ్చి పునాదులు తొవ్వే వాళ్ళనోళ్ళుమూశాడు. ఎంతమూసినా అసోట ఆసోట వార్త పొక్కిపోయింది.

ఇవ్వాళ ఈ చంగయ్య అన్నదానం చేస్తున్నాడన్నమాట. కాదు మరి, గంగజాతిరకి అన్నదానంచేస్తే గంగలతో పుణ్యం వచ్చిపడుతుంది. చేసిన పాపాలన్నీ ఈ ఒక్కదెబ్బతో తుడుచుకు పోతాయి.

నే నాలోచించుకుంటూ పెరట్లోకి వెళ్ళాను. అల్లంత దూరంలో చంగయ్య పంచ వైకిదోపి గువపంతో గాడిపొయ్యిలు తవ్వుతున్నాడు. నాకు కాస్త నవ్వేశచ్చింది. ఒకసారి అచ్చిస్తం పండించుకున్నవాడు కూలివాడ్ని పెట్టి తొవ్విస్తే ఏ బిందెలో దొరికాయం [illegible] మళ్ళీ వాడికి కమీషన్ యివ్వాలి. మాటవరస కనటమేకాని అసలు చంగయ్య ఎంత గట్టవాడు? కూలియిచ్చి తవ్విస్తాడా?

బయట లక్ష్మి కేకపెట్టింది.

"మేగరం రండమ్మా. చూడండి! చంగయ్యేమం వచ్చింది." నేను తొంగి చూశాను.

విస్తరంగానూ, భయంకరంగానూ వున్నదాసేమం. ఒంటినిండా నల్లటి బట్టలు. వెనకాముందూ ఎత్తుగా వుండటానికి బట్టలలోపల నురికొన్న బట్టలు చుట్టచుట్టి పెట్టారు. తలమీద నల్లటి ముసుగు. బజీళ్లలుచూస్తే [illegible] జ్వరం వచ్చేసేమం. ఒక మనిషి పేషుండలు పూగించుకుంటూ వస్తున్నాడు. జనం చూసి అంతులేకుండా ఆనందిస్తున్నారు.

నా కెందుకో ఆ వికృత వేషమూ, వాళ్ళ ఆనందమూ చూస్తే జాలివేసింది.

మరోవిదునిమిషాలలో మరోవేషం. ఒంటినిండా తాళ పూసుకున్న ఇద్దరు మనుషులు నడిచిపోతున్నారు. పెద్ద గడకర్రకు చాటా, చీపురీ కట్టారు. చేతిలో తాళపుడబ్బా వున్నది. లక్ష్మి చెప్పింది. కనిపించిన వాళ్ళందరినీ డబ్బులుకుతారట. ఇవ్వకపోతే తాళ మీదపోస్తారట గంగపండుగ నాడు తప్పలెన్నటానికి వీలులేదు. ఆ దారికిన డబ్బుతో తాగి తందనాలాడి ఆ డబ్బు ఆరోజే పూర్తిచేయాలట. లేకపోతే గంగమ్మ పూకుకోదు.

పుణ్యం కోసమని చెప్పి చేసే ఆ వికృతాన్ని చూసి నాకు నవ్వాలో ఏడవాలో అర్థంకాలేదు.

వీధుల్లో ఆడవాళ్ళంతా మోయలేని వెండి బంగారుగజెలతో అందాన్ని బయటికి రానీయకుండా బంధించి గంగమ్మను చూడటానికి వెళ్తున్నారు.

ఈ మూడ్రోజా గంగమ్మంటే? ఎంత భయంకరాకారం? ఈ భయంకరాకారం లేకపోతే ప్రజలింతగా ఆకర్షించబడరేమో. సంవత్సరమంతా గంగమ్మతల ఎక్కడో దాస్తారట. గంగజాతిరకాడు మొండానికి రగిలించి పూజించుకొంటారట. ఆ భీకరాకారం చూస్తుంటే నా కెదో జుగుప్స కలిగింది.

కాళ్ళతో మట్టిసిన దుమ్ముంతా అంగళ్ళలో వున్న మిఠాయిలమీద విశ్రాంతి తీసుకుంటున్నది. వక్కాకు నమిలి పూసిన ఎరుపురంగు రోడ్డుమీద పులుముకు పోతున్నది. ఆ దుమ్ములో పండుకుని బిచ్చగాళ్ళు రాళ్లు కరిగేటట్టు ఏడుస్తూ జనాన్ని బ్రతిమిలాడుతున్నారు. నడుస్తుంటే నాకెందుకో బాధగా వున్నది. ఈ జుగుప్సలో రోజూ నేను పరికించే ఆహ్లాదకరమైన దృశ్యమేదో మరచిపోయాను. ఏమిటదీ? . . . ఓ ఇప్పుడు గుర్తొస్తున్నది. అవును, అదుక్కడనే తాత. ఇవ్వాళ రెండుకో ఎక్కడా కనబడలేదు. ఆ కావిడిపాట ఎంత చక్కగా పాడతాడు? కావిడి పండగనాడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పూలకావిడులు తీసుకెళ్లటపుడు ఏవో ప్రత్యేకమైన పాటలు పాడతారు. కాషాయవస్త్రాలు ధరించి గంటలు కట్టిన కావిళ్ళు మోసుకెళుతుంటారు. మరికొంతమంది చేతిలో గజ్జెలు పుచ్చుకుని రోడ్డుమీద అక్కడక్కడ నిలిచి పాడతారు. ఆపాట నేను విన్నాను. కాని తాత పాడటంలేదు. తాత పాడుతుంటే ఆపాట గుండెల్లోనుండి దూసుకొచ్చినట్లుంటుంది. తెలియరాని జాలీ, బాధా ఆ పాటలో ప్రతిధ్వనించేవి.

ఏడీ ఆ తాత? అయినా గంగజాతరలో తాతవైపు ఎవరుచూస్తారు? తాత వేషమున్నా వేయలేదు.

తాతపాట నేను చెవికొద్దా వింటానని ఎలా తెలుసుకునేవాడో కృతజ్ఞత నిండిన కళ్ళతో నావైపు చూసేవాడు.

నేను మాయింటికొచ్చి చూసేసరికి జనం గుంపుగావున్నారు. అన్నదానం జరుగుతున్నది. అంతలో చంగయ్య ఎవరినో తరుముతున్నట్లు వినిపించింది. గంగజాతిరకాడు కూడా తిరుగున్నాడేమిటా అని చూశాను. నాకళ్ళను నేను నమ్మలేకపోయాను. చంగయ్య ముందు తాత అస్థంగిన్నెతో నిలబడివున్నాడు. చంగయ్య [illegible]తున్నాడు. నేను కనపడేసరికి తాతో చెప్పడం మొదలెట్టాడు.

"చూడండమ్మా వీడి పనున్నా బుద్ధి వున్నదేమో, ఒకసారి అన్నం పట్టుకెళ్ళినవాళ్ళు మళ్ళీ రాగూడదని చెప్పాను కదా మళ్ళీ ఎందుకురావాలి? నన్న [illegible] మనుకున్నాడా? అయినా ఎక్కడికబోయి దొంగబుద్ధి?" [illegible] అని వుమ్మేసి వెళ్ళిపోయాడు చంగయ్య. నన్నుచూసి తాత కుంగి [illegible]డు. నాకుకూడా బాధగానే వున్నది. తాతి ఎందులో చేశాడు? [illegible] విచ్చుపెట్టినా పెట్టకపోయినా నిర్వికారంగా వెళ్ళిపో[illegible] తాత గంగపండుగనాడు పదియింది ఎదుట ఇలా ఎందుకు చేశాడు? నే నక్కడ వుండలేక లోపలకెళ్లాను.

లక్ష్మినక్కడకు పంచుకుంటున్న [illegible] గంగమ్మ [illegible] కట్టి [illegible]

[illegible]న్ని కెళ్ళకుండా నేను కుర్చీలో కూలబడ్డాను. కిటికీ మూసుకుందామన్నా నేను చూసిన దృశ్యాలు నా మనోనేత్రాలముందు మెదులుతూనే వున్నాయి. నేను తూర్చోలేకపోయాను. లక్ష్మిని రానిచ్చి నేను మళ్ళీ బయలుదేరాను. గందరగోళంనుండి తప్పించుకుని ఏకాంతంలోకి వస్తే ఈ ఏకాంతమూ భరించలేక పోతున్నాను.

గంగపండుగనాటి సంతా గడబిడగా వున్నది. ఎటుచూసినా సందులేకుండా దుకాణాలు, అదుకాణాలను మించి బిచ్చగాళ్ళు.

"అమ్మా"

పరిచితమైన కంఠం. నేను ప్రక్కకు చూశాను. తాత. కూర్చోనున్నాను. ఇందాకటి ఘటనతాలూకు నీడ ఇంకా అతని కళ్ళల్లో మెదులుతూనే వున్నది.

నే నడుగుదామనుకున్నాను. ఇందాకలా ఎందుకు చేశావని?

నా కన్నా ముందే తాత మొదలెట్టాడు.

"పిడికెడన్నంకోసం చంగయబాబు చేత ఫుట్టెడు తిట్లు తినవలసి వచ్చిందమ్మా!"

తాతలోని అభిమానం బయటికి తొంగిచూసింది.

"ఒకసారి పెట్టించుకుని మళ్ళీ ఎందుకెళ్ళావు తాతా?"

నేను అడగలేక అడిగాను.

"ఇదిగో దీనికోసమే నమ్మా". నేనా వైపు చూశాను. అతన్ని చాటు చేసుకుని ఒక విచిత్రమైన స్త్రీ కూర్చోనున్నది. తలనుండి నడుము వరకూ మామూలుగావున్నది. కాళ్ళూ చేతులూ పసిపిల్లలకు వుల్లే జారనేడేసి వున్నాయి.

"ఎవరు నీ కూతురు?"

తాత తల అడ్డంగా తిప్పాడు.

"కాదమ్మా, నా కేమీ కాదనులు. బజారులో పడి కూడూ నీళ్ళూలేకుండా అల్లాడుతుంటే చూడలేక నా వెంట దెట్టుకున్నాను. ఆ పాపిష్ఠి దేవుడు కాళ్ళూ చేతులూలేకుండాచేశాడు. సరే కదా నోరుకూడా లేకుండా చేయాలా? అడక్కపోతే ఎవరుపెడతారమ్మా? తాత చూపులూ, నాచూపులూ కలిసి జాలిగా ఆమెవైపు చూశాయి. ఆమె మాత్రం ఎటో చూస్తున్నది. ఆ నిర్భాగ్యురాలి కండ్లల్లో అనంతశూన్యం తప్ప మరేమీలేదు.

"నువ్వు సంపాదించిందే ఇద్దరికీ సరిపోతుందా తాతా?"

గుక్కలుగా నవ్వాడు తాత.

"ఏంచేయుతుమ్మా. అదే ఇద్దరమూ సరిపుచ్చుకుంటాం తుమ్మా."

తాత డబ్బాలో కానీ గల్లు మనిపించి నేను ముందుకు సాగాను. నా తలలో ఎన్నో ఆలోచనలు.

గంగపండుగనాడు దానధర్మాలు చేస్తే పుణ్యాలొస్తాయట. అందుకే చంగయ్య అన్నదానం చేస్తున్నాడు. మరి తాతేమి చేశాడు.

చిత్రగుప్తుడి చిట్టాయే వుంటే చంగయ్యను గురించీ, తాతను గురించీ అందులో ఏమి రాసివుంటుంది?

నేనడే ఆలోచిస్తూ ముందుకు సాగాను.

విలేఖరులకు సూచనలు

ఈ మధ్య విలేఖరులు కొందరు మరీ గొలుసుకట్టు వ్రాత వ్రాస్తున్నారు. అక్షరాలు స్ఫుటంగా అక్షరమయ్యేలా రాసేటానికి ఒక ప్రక్కనే వ్రాసి పంపాలని మనవి.

Woald Marxist Review

May Issue Just Out!

Some Important Articles :

* V. Spano: Some Problems of the World Peace - Movement
* Po Yi-Po : Centralism and Democracy in the Chinese Economy
* Ts. Stepanyan : Communism and the Spiritual Poverty of its Critics
* R. Arismendi : On the Role of the National Bourgeoisie in the Anti-Imperialist Struggle
* J Kanapa - At the Crossroads (Reflections on the Meeting between Bevan, Nenni and Mendes-France)
* G. Brichot. France. Gains for the Communist Party
* For Better Inner-Party Work

Also . Joint Statement by the Communist Parties of Six West European Countries, Books and Journals and Letters and Notes.

Single Gopy : Re. 1/-
Annual : Rs. 10/-

Available with :

Visalandhra Publishing House, Vijayawada

and

People's Book House, Hyderabad.